APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



మిస్ వరల్డ్ పోటీల్లో
హెడ్ టు హెడ్ ఛాలెంజ్
2 లో..



పాక్ విమానాలకు
మరో నెల నో ఎంట్రీ
2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 24 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 290 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# కాంగ్రెస్‌లో ఆగని మంత్రి పదవుల లొల్లి! హైకమాండ్‌కు మరో లేఖ!!

- తాజాగా మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ మరోసారి డిమాండు?
- టీవీ సీరియల్ మాదిరిగా పార్టీలో కొనసాగుతున్న మంత్రివర్గ విస్తరణ?
- పదవుల ప్రక్రియ ప్రహసన పర్వంలో మాకంటేమాకని బెదిరింపులయుద్ధం

చెన్నూరి అన్వేషి- (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :

కాంగ్రెస్ పార్టీలో మంత్రివర్గ విస్తరణ లొల్లి టీవీ సీరియల్ మాదిరిగా కొనసాగుతుంది. ఇదిగో అదిగో అంటూ వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ ప్రహసన పర్వంలో మాకంటే మాకే మంత్రి పదవులు ఇవ్వాలంటూ ఆశావహులు తరుచుగా తమ గళం వినిపిస్తునే ఉన్నారు. గతంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగా రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రేమసాగర్ రావు, వివేక్, బాలునాయక్ వంటి వారు తమకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే నంటూ కాస్తా కటువుగానే చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యే లు తమలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయగా ఎస్టీ ఎమ్మెల్యేలు తమకు విస్తరణలో



మంత్రి పదవి ఇవ్వాలని లేఖ రాశారు. తాజాగా మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆ వర్గం ఎమ్మెల్యేలు అంతా తమ డిమాండ్ తో మరో లేఖ రాశారు. ముదిరాజ్ లకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ వర్గం ఎమ్మెల్యేలు సైతం పట్టుబట్టారు. వాటన్నింటి మధ్య జిల్లాలు, సామాజిక సమీకరణలు రాజకీయ పరమైన అవసరాలు గత హామీలు వంటి విశ్లేషణల నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుకు కసరత్తు చేసిన పార్టీ అధిష్టానం చివరి నిమిషంలో విస్తరణపై వెనకడుగు వేసింది. దీంతో మంత్రివర్గ విస్తరణ

మిగతా 2వ పేజీలో..

# ఆదాయం రాలే కేంద్రం ఇవ్వలే! ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన ఆదాయం 1,64,397.64 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది 1,36,283.47 కోట్లు మాత్రమే!
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కాస్తా నేల చూపులు
- సగానికి తక్కువగా వస్తున్న రిజిస్ట్రేషన్ల ఆదాయం
- ఎక్సైజ్ డ్యూటీ వస్తున్నది కూడా అంతంత మాత్రమే!
- కేంద్రం ప్రభుత్వం నుంచి వచ్చింది 36% నిధులే!
- గ్రాంట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం
- అప్పుల కోసం ముప్పు తిప్పలు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- తెచ్చిన అప్పులు మిత్తీ చెల్లింపులకే సరిపోని పరిస్థితి
- కాగ్‌కు 2024-25 వాస్తవ బడ్జెట్ లెక్కలు

చెన్నూరి అన్వేషి- (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త):

ఆదాయంలేక, కేంద్ర ప్రభుత్వంనుంచి గ్రాంట్స్ సరిగా రాక పోవడంతో ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ సర్కారు ఉన్నట్లు అర్థం అవుతున్నదని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్స్ విడుదల చేసే విషయంలో రాజకీయ ఉద్దేశాలతో చూడడం సరికాదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. తెలంగాణలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధంలో ఉన్నది నిజమేనా? అంటే అవుననే అంటున్నాయి కాగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఆదాయం ఖర్చుల వివరాలు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ స్టేట్ అకౌంట్స్ రిపోర్ట్‌ను కాగ్ తన వెబ్ సైట్‌లో పొందుపరిచింది. ఇందులో మార్చి నెలలో వచ్చిన ఆదాయం, ఖర్చులతో పాటు ఏడాదిపాటు వచ్చిన ఆదాయం, ఖర్చుల వివరాలను అందులో పేర్కొన్నది. ఆ వివరాలను పరిశీలిస్తే రేవంత్ సర్కారు పెను ఆర్థిక దిగ్బంధంలో ఉన్నదనే అభిప్రాయం బలపడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన అంచనాలకూ, వచ్చిన ఆదాయానికీ ఆస్మాన్ జమీన్ ఫరక్ ఉంది. వివిధ పన్నుల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.1,64,397.64 కోట్ల ఆదాయం వస్తుందనుకుంటే రూ.1,36,283.47 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇందులోనూ కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన పన్నుల్లో వాటాతో




పాటు కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా కలిసే ఉండటం గమనార్హం. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం దారుణంగా పడిపోయింది. ఇది స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయంపై గణనీయంగా ప్రభావం చూపింది. రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.18,228.82 కోట్లు వస్తుందని భావిస్తే వచ్చింది రూ.8,473 కోట్లే! అంటే 46.48 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. 2023-2024 సంవత్సరంలో 77.27 శాతం ఆదాయం రాగా, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం అంతంత మాత్రమే. లిక్కర్ ఆదాయం రూ. 25 వేల కోట్లు వస్తుందనుకుంటే వచ్చింది రూ.18 వేల కోట్లే. నాన్ ట్యాక్స్ రెవెన్యూ (భూముల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కూడా రూ.12 వేల కోట్ల వరకూ తగ్గింది. ఎక్కడా ప్రభుత్వ భూములు అమ్మే పరిస్థితి కూడా రేవంత్ సర్కారుకు రావడం లేదు. గత ప్రభుత్వంలో అమ్మిన భూముల బకాయిలే వసూలు అవుతున్నట్లు కనిపిస్తున్నది.

**గ్రాంట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మింగుడు పడటం లేదన్నట్టు పరిస్థితి కనిపిస్తున్నది. దేశంలో కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీయాలన్న నిర్ణయంతో ఉన్న ప్రధాని మోదీ తెలంగాణ సర్కారును ఆర్థికపరంగా ఇబ్బందికి గురి చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వివిధ పథకాల ద్వారా రాష్ట్రానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కంట్రిబ్యూషన్స్ రూ.21,636 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.7,913 కోట్లు మాత్రమే కేంద్రం ఇచ్చింది. రేవంత్ సర్కారు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో ఇదీ ఒక కారణంగా మారిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**అప్పుల కోసం ముప్పు తిప్పలు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

రాష్ట్ర సర్కారు రోజువారీ చిల్లర

మిగతా 2వ పేజీలో..

# మేడిగడ్డ కుంగుబాటు కేసు సీబీఐకీ అప్పగించే యోచనలో ప్రభుత్వం?

- సీబీఐకి అప్పగించవచ్చా? లేదా? అన్న అంశంపై న్యాయ సలహాలు?
- సీబీఐకిఅప్పగించే కసరత్తు ఆరంభం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం?
- కాంగ్రెస్ వాళ్లే బాంబులు పెట్టి పేల్చి ఉంటారని కేటీఆర్ వ్యాఖ్యలు?
- సీబీఐకి అప్పగించి బీఆర్ఎస్ పొలిటికల్'గేమ్'కుచెక్ పెట్టేయోచన?

చెన్నూరి అన్వేషి- (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు కేసును సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీబీఐకి అప్పగించే యోచనపై కసరత్తు చేస్తుండటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. మేడిగడ్డ బ్యారేజీని కాంగ్రెస్ వాళ్లే బాంబులు పెట్టి పేల్చి ఉంటారంటూ తాజాతా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వివాదంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కేసును సీబీఐకి అప్పగించాలన్న ఆలోచన చేస్తుంది. అయితే ఓ వైపు జస్టిస్ పీసీ. ఘోష్ కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు అవతవకలపై విచారణ చేస్తున్న క్రమంలో ఈ కేసును సీబీఐకి అప్పగించవచ్చా? లేదా? అన్న అంశంపై న్యాయపరమైన సలహాలు ప్రభుత్వం తీసుకుంటుంది. న్యాయపరంగా సమస్యలు లేకపోతే మేడిగడ్డ కుంగుబాటు కేసును సీబీఐకి అప్పగించేందుకు ప్రభుత్వం యోచిస్తుంది.




**అప్పట్లో అవే అనుమానాలు**

మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా అప్పట్లో మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ల లో దీనిపై కేసు నమోదైంది. ఇరిగేషన్ అధికారులు బ్యారేజీ కుంగుబాటు వెనుకు కుట్ర కోణం అనుమానాలు న్నాయని విద్రోహ శక్తుల ప్రమేయం ఉందా? అన్న కోణంలో అనుమానాలు వ్యక్తం చేశారు. భారీ శబ్ధంతో బ్యారేజీ కుంగడంపై వారు అనుమానాలతో ఇరిగేష్ ఏఈఈ రవికాంత్ వ్యక్తం చేశారు. 2023అక్టోబర్ నెల 21న సాయంత్రం పెద్ద శబ్దంతో పిల్లర్ కుంగిపోయినట్టుగా నీటిపారుదల శాఖ ఏఈఈ రవికాంత్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 19,20, 21 పిల్లర్లు కుంగిపోయినట్టు గా ఆ ఫిర్యాదులో రవికాంత్ చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు లక్ష్మీ బ్యారేజీ

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్ పాలనలో మహిళలకే పెద్దపీట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి బాటలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- రూ. 494 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధశాఖలస్టాల్ ల సందర్శన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, మహిళాసంఘాలకు చెక్కుల పంపిణీ

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :

సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి బాట కింద శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 494.67 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత కేంద్రీయ విద్యాలయం అనంతరం పస్తాపూర్ సభాస్థలి వద్ద జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన 9 కిలో



మీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. చిరాగ్‌పల్లి-ఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం ( గుమ్మడిదల) ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల

మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీకి సీఎం రేవంత్ నీతి ఆయోగ్ సమావేశంలో కీలక ప్రస్తావనలు!

- తెలంగాణ సీఎం నేటి సాయంత్రం (శుక్రవారం) ఢిల్లీ కి పయనం.
- రేపు ఢిల్లీలో జరగనున్న నీతిఆయోగ్ సమావేశంలో పాల్గొననున్న సీఎం
- 2018 తర్వాత ఈ సమావేశానికి హాజరవుతున్న తొలి తెలంగాణ సీఎం

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు (శనివారం) ఢిల్లీలోని

మిగతా 2వ పేజీలో..



# రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

- కనిమొళి సారథ్యంలో ప్రత్యేక విమానంలో మాస్కో చేరిక
- మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం

న్యూఢిల్లీ- నీలగిరివార్త :

భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళ్లుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్థరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతి కష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని



పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల

మిగతా 2వ పేజీలో..

# అవును నేనే లేఖ రాసా

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కెసిఆర్ దేవుడు... ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్- నీలగిరివార్త :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే



పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల

మిగతా 2వ పేజీలో..

# ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

- దీన్నిచక్కబెట్టేందుకు కనీసం పదేళ్లు పట్టేలా ఉంది
- ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేస్తూ వెళుతున్నాం
- 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు
- బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు
- కేంద్రం అనుమతివ్వగానే పనులు ప్రారంభిస్తాం
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎపిని మార్చబోతున్నాం
- అమరావతిని రాజధానిగా నోటిఫైచేయాలని కోరాం
- మీడియా సమావేశంలో చంద్రబాబు వెల్లడి


న్యూఢిల్లీ- నీలగిరివార్త :

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళు



తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా

మిగతా 2వ పేజీలో..



## సుహాన్ మాధురి దంపతులను ఆశీర్వదించిన బెల్లంపల్లి శ్యాసనసభ్యులు గడ్డం వినోద్

**నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ :**

నవదంపతులును ఆశీర్వదించిన బెల్లంపల్లి శ్యాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి. మందమర్రి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కుమారుడు సుహాస్ మాధురిల వివాహ వేడుకలు మంచిర్యాల జిల్లాలోనీ ఎన్.వి.ఆర్ గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లాలోనీ ప్రభుత్వ విద్య, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది, సింగరేణి అధికారులు, కార్మికులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రముఖులు హాజరై సుహాస్ మాధురిలను ఆశీర్వదించారు.



## ఎన్కౌంటర్‌లో నలుగురు నక్సల్స్ మృతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్ లో నలుగురు నక్సల్స్ మృతి చెందరు. కవండే పోలీస్ స్టేషన్ ప్రాంతంలోనీ ఇంద్రావతి నదికి అనుకోని ఉన్న అటవీ ప్రాంతంలో పోలీసులు నక్సల్స్ మధ్య శుక్రవారం ఉదయం భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మృతి చెందిన నక్సలైట్ల ఇద్దరు మహిళలు కాగా వారి గుర్తింపు నిర్ధారించకపోయిన మృతులు కఠినమైన నేరాలకు పాల్పడిన నక్సల్స్ అని, అనేక తీవ్రమైన నేరాలలో మోస్ట్ వాంటెడ్ అని పోలీసు బలగాలు అనుమానిస్తున్నాయి. ఘటన స్థలంలో ఒక ఆటోమేటిక్ సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ ఎస్.ఎల్.ఆర్, రెండు 303 రైఫిల్స్, ఒక భార్మర్, వాకీటాకీలు, నక్సల్ సాహిత్యం, ఇతర ఎలక్ట్రానిక్ మెటీరియల్, వంటి వాటిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అడిషనల్ ఎస్పీ రమేష్, 300 మంది కమాండోలు, సీఆర్పీఎఫ్ నేతృత్వంలో గురువారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ భద్రత బలగాలను, గడ్చిరోలి పోలీసులను అభినందించారు.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

**సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు**

**హైదరాబాద్ :** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## పాక్ విమానాలకు మరో నెల నో ఎంట్రీ

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ దేశానికి చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్రం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగుస్తున్న వేళ నిషేధాన్ని పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 23 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తాజాగా వెల్లడించింది. ఈ మేరకు పౌరవిమానయాన శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం పాకిస్థాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలతోపాటు-, ఆ దేశ సైనిక విమానాలు, లీజుకు తీసుకున్న విమానాలు కూడా భారత గగనతలంలో ప్రవేశించడానికి వీల్లేదు. భారత్ విమానాలపై విధించిన నిషేధాన్ని గురువారం పాకిస్థాన్ పొడిగించిన నేపథ్యంలో భారత్ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ విమానాలు తమ గగనతలం వినియోగించకుండా ఏప్రిల్ 23న పాకిస్థాన్ నిషేధం విధించింది. అక్కడికి వారం రోజుల తర్వాత భారత్ కూడా పాక్ విమానాలపై నిషేధం విధించింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం ఒక నెల కంటే ఎక్కువ రోజులు గగనతలం వినియోగించకుండా అడ్డుకోవడం కుదరదు. దీంతో ఇరుదేశాలూ నిషేధం గడువును పొడిగించాయి.

## ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

మొదటి పేజీ తరువాయి

మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరంపై సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభ జన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. దిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.

# ఉల్లికిపడ్డ మంచిర్యాల జిల్లా

- ములుగు టు మందమర్రి ప్రయాణంలో మావోయిస్ట్ చందుకు సహకారం అందించింది ఎవరు?
- మందమర్రి నుండి ఇతర ప్రాంతాలకు ఎవరైనా వెళ్ళారా?
- చందు మృతితో అంతా అయిపోయిందని ఫైల్ ముసి వేయడంలో ఎవరికి మేలు జరుగుతుంది?
- మృతుడు మావోయిస్ట్ చందు విద్యాభ్యాసంలో స్నేహితులు, అధ్యాపకులు, పరిచయస్తులు, వసతి గృహ నిర్వాహకులు ఎవ్వరై ఉంటారు, వారు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు?
- ఎన్.ఐ.ఏ మోస్ట్ వాంటెడ్ నక్సల్ అంటూ ప్రకటించిన చందు వయసు 23 ఏళ్ల, ఏడాది ఉద్యమ బాటలో తనపై 20లక్షల రివార్డ్ ఎందుకు?

**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**

ఈ నెల ఆరు, ఏడోవ తేదీలో రాష్ట్రాల సరిహద్దులను కలిపే కర్రేగుట్టలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన 31 మావోయిస్టులలో సాధనపల్లి చందు 23 అలియాస్ రవి, ధీరజ్ పోరు బాటకు విప్లవ పాఠాలు బోధించింది మంగపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలనా ? మందమర్రి వసతి గృహంలోనా లేక ప్రభుత్వ కళాశాలనా వంటి అనేక అనుమానాలకు ప్రస్తుతం కోల్ బెల్ట్ కేంద్ర బిందువుగా నిలుస్తుంది. కోల్ బెల్ట్ లో మావోయిస్టుల కార్యకలాపాలు లేవు అంటూ పోలీస్ శాఖ గట్టిగా చెబుతున్న అనేకసార్లు హెచ్చరికలతో నిషేధిత కరపత్రాలు వెలుగులోకి రావడం, మావోయిస్టులు లేదా సానుభూతి పరులు అడపాదడపా అరెస్ట్ ల నేపథ్యంలో గడిచిన నాలుగేళ్లలో పాత్రికేయుడిగా మావోయిస్టుల పై అందించిన కథనాలకు మృతుడు సాధనపల్లి చందు ఘటన ఇప్పుడు సాక్ష్యంగా నిలుస్తుంది. ములుగు జిల్లా కన్నెగూడం మండలంలోని ఏటూర్ గ్రామానికి చెందిన చందు మంగపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. ములుగు నుంచి మందమర్రి వరకు సాగిన చందు ప్రయాణంలో తనకు సహకారం అందించిన వ్యక్తులు










ఎవరు అనే అనుమానాలు జిల్లా వ్యాప్తంగా కనిపిస్తున్నాయి. చందుకు సహకరించిన వ్యక్తులు మందమర్రి నుండి ఇతర ప్రాంతాలకు స్థానిక యువతి యువకుల పేదరికాన్ని ఆసరా చేసుకొని ఎవరైనా ఉద్యమ బాటలో పంపించి ఉంటారా అంటూ అనేక ప్రశ్నలకు ప్రత్యక్ష సాక్ష్యంగా మందమర్రి వేదికగా మారింది. ఇంటర్ చదువు కోసం సమీపంలోని ములుగు, ఏటూర్ నాగారం, వరంగల్ వంటి ప్రాంతాలను వదులుకొని బంధువులు సైతం లేని మందమర్రికి చందు చేరి

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొంది వసతి గృహంలో ఉన్నాడు. మూడు నెలల పాటు సి.ఇ.సి గ్రూప్ లో కొనసాగటం తర్వాత ఏం.ఎల్.టి గ్రూప్ కు మారడం పరుగు వివిధ క్రీడలో చాంపియన్ గా చందు నిలిచినట్లు తెలుస్తోంది. పాఠశాల నుండి కళాశాల వరకు చందు విద్యాభ్యాసంలో స్నేహితులు అధ్యాపకులు పరిచయస్తుల వసతి గృహం నిర్వాహకులును విచారణ చేయాల్సిన అవసరం లేకపోలేదు. సాధనపల్లి చందు మృతితో అంత అయిపోయిందని భావిస్తూ దర్యాప్తు సమస్యలు కేస్

ఫైల్ మూసివేయడం వల్ల ఎవరికి మేలు జరుగుతుందొ ప్రజలు తెలుసుకోలేని స్థితిలో లేరు అనేది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది. గత సంవత్సరం అజ్ఞాతంలోకి వెళ్ళిన చందు మోస్ట్ వాంటెడ్ నక్సల్ అంటూ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ 20,00000 లక్షల రూపాయలు ప్రకటించడం తెలిసిందే. 24 ఏళ్ల వయసులో మోస్ట్ వాంటెడ్ నక్సల్ గా చందును ఎన్ఐఏ పరిగణనలోకి తీసుకోవడం వెనుక మావోయిస్టుల పెద్ద క్యాడర్ కు చందు అత్యంత సమీప వ్యక్తులలో ఒకరిగా ఉన్నట్లు దళంలో అనారోగ్య సమస్యలతో ఉన్న వారికి ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు రీజినల్ ఇంజినీరింగ్ కాలేజ్, కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల నుంచి విద్యార్థులు ఉద్యమ బాట పట్టగా దశాబ్దాల తర్వాత పాఠశాల కళాశాల చదువు కొద్దిపాటి వైద్య ఆరోగ్య శిక్షణతో చందు ఉద్యమ బాటలో పోవడం కనిపిస్తుంది. ఏదీ ఏమైనప్పటికీ మందమర్రికి చందు రావడం వెనుక ఉన్న మావోయిస్టుల ప్రణాళికను అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించాల్సిన అవసరమైతే అధికార యంత్రాంగం పై మాత్రమే ఉంది అనేది స్పష్టం..

## ఆదాయం రాలే కేంద్రం ఇవ్వలే! ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఖర్చులకు కూడా అప్పుల కోసం చూస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో మాట్లాడుతూ తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పారు. మరో వైపు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి చూస్తే ఎక్కడా అప్పు పుట్టడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చేతులెత్తేసిన విషయం తెలిసిం దే. గతేడాది బడ్జెట్ అప్పు రూ.48,322 కోట్లు చేశారు. బడ్జెటేతర అప్పులు ఎంత ఉన్నాయనే వివరాలు కాగ్ వెబ్‌సైట్‌లో వెల్లడించలేదు. బడ్జెట్ ఆమోదం పొందిన అప్పులతో కలిపి రాష్ట్రానికి రూ. 2,74,057 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తే వాస్తవంగా వచ్చిన ఆదాయం అప్పులతో కలిపి రూ.217,651 కోట్లు మాత్రమే. 2023-24 వార్షిక ఆదా యం కన్నా 2024-25 వార్షిక ఆదాయం 5 శాతం తగ్గింది.

**తెచ్చిన అప్పులు మిత్తీ చెల్లింపులకే సరిపోని పరిస్థితి**

రాష్ట్రం అప్పుల కుప్పగా మారడంతో తెచ్చిన అప్పుల్లో సగానికి పైగా వడ్డీలు చెల్లించడానికే సరిపోతున్నట్టు కాగ్ రిపోర్ట్ ద్వారా తెలుస్తున్నది. మార్చి 31 నాటికి ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 2023 డిసెంబర్ నాటి వరకు తెచ్చిన అప్పులకు వడ్డీల కింద రూ. 26,688 కోట్లు రేవంత్ సర్కార్ చెల్లించింది. బడ్జెట్‌లో వడ్డీల కింద రూ.17,729 కోట్లు చెల్లించాలని పెట్టినా అధిక వడ్డీల భారం కారణంగా రూ. 26 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చి ఉంటుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. ఇది గత ఏడాది కంటే 46 శాతం అదనపు చెల్లింపులని కాగ్ రిపోర్ట్ స్పష్టం చేస్తున్నది. తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులే ఎక్కువ కావడంతో అసలు చెల్లింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ముగిసిన ఏడాదిలో తెచ్చిన అప్పుల్లో అసలు కింద రూ.19,626 కోట్లు చెల్లించాలని రేవంత్ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాస్తవంగా చెల్లించింది రూ.4855 కోట్లు మాత్రమే. ఆదాయం లేక, కేంద్రం నుంచి గ్రాంట్స్ సరిగా రాక పోవడంతో ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ సర్కారు ఉన్నట్లు అర్థం అవుతున్నదని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్స్ విడుదల చేసే విషయంలో రాజకీయ ఉద్దేశాలతో చూడడం సరికాదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని,కానీ పరిపాలనసమయంలో కాదని వ్యాఖ్యానిస్తున్నారు. మోదీసర్కారు తెలంగ ణకు ఇతోధికంగా గ్రాంట్స్ విడుదల చేయాలని, పన్నుల్లో వాటా కూడా పెంచాలని కోరుతున్నారు.

## మేడిగడ్డ కుంగుబాటు కేసు సీబీఐకీ అప్పగించే యోచనలో ప్రభుత్వం?

మొదటి పేజీ తరువాయి

పిల్లర్లు కుంగిపోవడం వెనుక విద్రోహశక్తుల ప్రమేయం ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయమై దర్యాప్తు చేయాలని కోరారు. పోలీసులు పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ 3, 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సీబీఐకి అప్పగించి బీఆర్ఎస్ పొలిటికల్ 'గేమ్'కు చెక్ పెట్టే యోచన?**

కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ కుంగుబాటుపై మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును సీబీఐకి అప్పగించాలని గతంలోనే పీసీసీ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ నవంబర్ 1వ తేదీన ఇచ్చిన నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలను జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పోరేషన్ లిమిటెడ్ రూ. 86 వేల కోట్లు సేకరించడంపై కూడా సీబీఐతో దర్యాప్తు చేయించాలని విన్నవించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ అధికారులకు విచారణ సందర్భంగా సీబీఐ అధికారులను వివరణ కోరింది. అప్పట్లో కౌంటర్ దాఖలు చేసిన సీబీఐ తమకు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే, తమకు కావలసిన వనరులను సమకూరిస్తే తమకు దర్యాప్తు చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కేంద్ర దర్యాప్తు సంస్థ అయినా సీబీఐకి అప్పగించడంపై అయిష్టత తో జ్యూడీషియల్ విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిటీని నియమించారు. తాజాగా కేటీఆర్ మరోసారి మేడిగడ్డ కుంగుబాటుపై బాంబులు పెట్టారన్న అనుమానాలు వ్యక్తం చేయడంతో సీబీఐ విచారణకు అప్పగించి బీఆర్ఎస్ పొలిటికల్ గేమ్ కు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా సమాచారం.

## రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

మొదటి పేజీ తరువాయి

బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్,ఇతర అధికారులు స్వాగతం పలికారు.తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు.ఈబృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజెష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్, కొందరు రాయ బారులు ఉన్నారు. రాత్రంతా గంటల తర బడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికా రులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించు కుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షల కు దిగినట్లు అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాం తాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానా ల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్థిష్ట కారణా లను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరి యన్లతో కూడిన బృందం తొలి విడత పర్యట నలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటు వంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతిచర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విష యం ఇప్పుడు మాస్కో చుట్టుపక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారధ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికా రులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

## ఢిల్లీకి సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ప్రగతి మైదాన్‌లో జరగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ ఈరోజు (శుక్రవారం) సాయంత్రం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయల్దేరనున్నారు.అయితే, 2018 తర్వాత ఈ సమావేశానికి హాజరవుతున్న తొలి తెలంగాణ సీఎం ఆయనే కావడం విశేషం.కాగా, సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పేరిట ప్రత్యేక నివేదికను సమర్పించనున్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న అభివృద్ధి ప్రణాళికలు, సుపరిపాలన విధానాలు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేంద్రం నుండి కావలసిన సహకారం వంటి అంశాలు ఉంటాయి. ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని సాధించేందుకు తెలంగాణ చేపడుతున్న మార్గాన్ని కూడా వివరించనున్నారు. రాష్ట్రం ఐటీ, ఫార్మా, అర్బనైజేషన్‌రంగాల్లో ఎలా పురోగమిస్తోందో, వాటిని మరింత వేగంగా అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, డ్రైపోర్టులు,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ, స్కిల్స్ యూనివర్శిటీ, ఐటీఐలను అప్‌గ్రేడ్‌చేసి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మారుస్తున్న అంశాలు ప్రముఖంగా ఉంటాయి. వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణమాఫీ, వరిబోనస్,సంక్షేమ పథకాలుగా సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, ఉచిత విద్యుత్,రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను కూడా సీఎం వివరించనున్నారు. సామాజిక న్యాయం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలలో భాగంగా ఎస్సీల ఉపవర్గీకరణ, కుల గణన,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న శాసనసభ తీర్మానాలను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించనున్నారు.

## కాంగ్రెస్‌లో ఆగని మంత్రి పదవుల లొల్లి! హైకమాండ్‌కు మరో లేఖ!!

మొదటి పేజీ తరువాయి

మళ్లీ పెండింగ్ లో పడగా మంత్రి పదవుల లొల్లి సైతం సద్దుమణిగింది. అయితే తాజాగా మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ మరోసారి ఆ సామాజిక వర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధిష్టానానికి లేఖ రాయడం చర్చనీయాంశమైంది. తమ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కు, సీఎం రేవంత్ రెడ్డిలకు మరోసారి లేఖ రాశారు. ఈ లేఖ రాసిన వారిలో ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం,కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్,లక్మీకాంతరావు,కాలే యాద య్య ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం దళిత జనాభాలో మాదిగ వర్గం 47 లక్షల మంది దళిత ఓటర్లలో 60 శాతం మంది ఉన్నారు. వారికి పార్లమెంటు ఎన్నికల్లోనూ ఒక్కసీటు కేటాయించలేదు.కేబినెట్ విస్తరణలో ఒక దళిత ఎమ్మెల్యేకు అవకాశం ఇవ్వనుండటంతో అది మాకే కావాలని మాల,మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు పట్టుబడుతుండటం తో మంత్రివర్గ విస్తరణ మరి కొంతకాలం వాయిదా పడే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళలకే పెద్దపీట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

లబ్ధిదారులకు, మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లను సందర్శించిన మహిళా సంఘాలతో ముచ్చటించారు. అనంతరం రూ.2 కోట్ల తో 3 షిఫ్ట్ ల వారిగా మహిళా సహకార సంఘాలు నిర్వహించబోయే ఇండియన్ ఆయిల్ ఔట్ లెట్ ను ప్రారంభించారు అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా మద్దతుగా, వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కుటుంబానికి మహిళే వెన్నుముక అని మహిళ రాణిస్తే కుటుంబం మొత్తం రాణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కర్, టీ జీ ఐఐ సీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎంపీ కాంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు, నిమ్జ్ అధికారులు, మేఫ్మా అధికారులు ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అవును నేనే లేఖ రాసా

మొదటి పేజీ తరువాయి

కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

## 8లక్షల లంచం డిమాండ్.. టౌన్‌ప్లానర్ పట్టివేత

**హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు.బిల్డింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగు తున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు-అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది. ఎవరైనా అధికారులు లంచం తీసుకునేటప్పుడు దొరికితే అంతే సంగతులు. వారికి సంబంధించిన డేటా మొత్తం తీసి వారి ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లంచాలు తీసుకున్న అధికారి ఆదాయం ఎం? ఆదాయానికి మించి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టల్ రావు ఆస్తులు ఎక్కడ ఉంటే అక్కడ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 24-5-2025





## వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయండి: సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి

**మున్సిపల్ కమిషనర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వంద రోజుల ప్రణాళికను పక్కా గా అమలు చేయాలని సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో వందరోజుల ప్రణాళిక అమలు తీరుపై హైదరాబాదు నుండి ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిడిఎంఏ పాల్గొని సమర్థవంతంగా అమలు పరచుటకు తన సూచనలు చేశారు. నగరం తరపు నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అమలు చేయనున్న వంద రకాల సేవలు ప్రజలకు చేరువ చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్లలో బ్రాండ్ అంబాసిడర్ల ద్వారా సూచించిన కార్యక్రమాల పై విస్తృత ప్రచారాన్ని కల్పించాలని, స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడడం, అమృత్ మిత్ర పథకంలో భాగంగా మెప్మా సిబ్బంది పార్కులతో పాటు జంక్షన్ ను గుర్తించడం, భువన్ ద్వారా నమోదు చేసిన ప్రాపర్టీస్ ను తనిఖీ చేయడం, ఎకో ఫ్రెండ్లీ సేవలు అందించడం, వాల్ పెయింటింగ్స్ , సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ పథకాలకు విస్తృతం గా ప్రచారం కల్పించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించడం , ఎన్జీవోలు మెప్మా అధికారులు సమన్వయంతో సూచించిన వంద రోజుల కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సిడిఎంఏ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యవేక్షించేలా ఎస్ హెచ్ జీ లకు బాధ్యతలు

**వర్ధన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి.**

**అమృత్ మిత్ర 2.0 లో భాగంగా నగర పరిధి లో మూడు చెరువుల్లో అమలు.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మొక్కలు నాటి పర్యవేక్షించేలా మహిళా సంఘాలకు ఎస్ హెచ్ జీ బాధ్యతలు అప్పగించనున్నట్లు వర్ధన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.

శుక్రవారం వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని బట్టుపల్లి కోట చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నగర మేయర్ కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సంయుక్తం గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా మేయర్ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ అమృత్ మిత్ర 2.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నగరంలోని మూడు చెరువులను మొక్కలు నాటి సంరక్షించే విధంగా ఎంపిక చేసిన నేపథ్యంలో "విమెన్ ఫర్ ట్రీస్"(చెట్ల కొరకు మహిళలు)లో భాగం గా చెరువును సందర్శించడం జరిగిందని నగరంలో చిన్న వడ్డేపల్లి చెరువు, రంగ సముద్రం చెరువు, బట్టు పల్లి కోట చెరువు లను ఎంపిక చేశారని ఒక్కో చెరువు పరిధి లో వెయ్యి మొక్కల చొప్పున మొత్తం 3 వేల మొక్కలను స్వయం సహాయక బృంద మహిళలు నాటి సంరక్షించాల్సి ఉంటుందని ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న మొక్కలను నాటి సంవత్సర కాలం పాటు సంరక్షిస్తారని ఇందుకోసం ఎంపిక చేసిన మూడు ఎస్ హెచ్ జీ బృందాలకు కేంద్ర ప్రభుత్వం నెల వారిగా ఆర్థిక సహకారం అందిస్తుందని మొక్కల సంరక్షణలో మహిళలను భాగస్వాములను చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి టి ఎం సి రమేష్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక ఎస్ హెచ్ జీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారులు (జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దోళ్ళ ఆక్రమణతో.... రోడ్డు బంది...

**ప్రజలకు ఇబ్బంది**

**పాదాచారులు నడవడమే కష్టంగా మారిన రోడ్లు**

**ఇంకో పది ఏళ్లలో పరిస్థితి అత్యంత దారుణంగా మారనుంది**

**తప్పు ఎవరిది ....శిక్షలు ఎవరికి**

**వాణిజ్య సముదాయాల రోడ్లు వి (చిత్రం)**

**ట్రాఫిక్ సమస్యపై ..సమాధానం దొరకని పరిస్థితి**

**పోలీసులు సైతం ఏమి చేయలేని పరిస్థితి .**

**ఎన్నెన్నో కథనాలు వచ్చినా కంటి తొడిపేనా**



దేవరకొండ నీలగిరి వార్త

గల్లీ చిన్నది గరీబోళ్ల కథ పెద్దది అన్నాడు కవి గోరేటి వెంకన్న కానీ దేవరకొండ లో మాత్రం కొన్ని గల్లీల కథ అందుకు భిన్నంగా ఉంది. పెద్దలు గద్దలలా పార్కింగ్ ఇతర సెట్ బ్యాక్ లకు స్థలం కేటాయించకుండా వాణిజ్య సముదాయాలు నిర్మించడంతో పాదాచారులు కాలినాడకన సైతం వెళ్లడం కష్టంగా మారుతుంది. ఇప్పటికే ఉన్న గల్లీలు ఇరుకుగా ఉంటే ఓ గల్లీలో కొత్తగా కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. కానీ సెట్ బ్యాక్ ఇవ్వకపోవడంతో వాళ్లు రోడ్డు దాకా మట్టి తొలగించి పిల్లర్స్ వేసే ప్రయత్నం చేస్తున్నారు. గృహ నిర్మాణ అవసరాలకు అనుమతికి వెళితేనే భవిష్యత్తు తరాల దృష్టిలో ఉంచుకొని రిజిస్టర్ స్థలమైనప్పటికీ సెట్ బ్యాక్ ద్వారా కొంతమేర వెనక్కి జరిగి నిర్మాణాలు జరుపుకునేలా అనుమతులు ఇస్తారు. కానీ దేవరకొండలో గ్రామపంచాయతీ నుండి మేజర్ గ్రామపంచాయతీగా ఆ తర్వాత నగర పంచాయతీగా పురపాలక సంఘముగా మరినప్పటికీ గతంలో పనిచేసిన ప్రజాప్రతినిధులు పాలకవర్గాలు అధికారులు చేష్టలు డిగిన తనం వల్ల విచ్చలవిడిగా వాణిజ్య సముదాయాలను నిర్మించి రాకపోకలకు అవకాశం లేకుండా చేయడంతో రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు జనసామర్థ్యం వల్ల కాలినడకన సైతం వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పురపాలక లో పాలకవర్గం వారిని మచ్చిక చేసుకుని వాణిజ్య సముదాయాలు నిర్మించడం వల్ల ఆయా కాంప్లెక్స్ లలో అవసరాలకు కనీసం పార్కింగ్ అవకాశాలు లేకపోవడంతో రోడ్లపై వాహనాలు పెడితే ఇటు పోలీసు వారు జరినామాలు విధిస్తున్నారు. ముఖ్యంగా పాత బస్ స్టేషన్ నుండి కొత్త బస్ స్టేషన్ వరకు వెళ్లే దారి మొత్తం ఆర్టీసీ స్థలం అయినప్పటికీ ప్రహరీ నిర్మించకపోవడంతో తూర్పు వైపు నుండి షెటర్లు వెలిశాయి. అదేవిధంగా కోర్టు నుండి మార్కెట్ కు వెళ్లే దారిలో డాక్టర్స్ కాలనీగా పేరుపడి పలు ప్రైవేటు ఆసుపత్రిలో నిర్మించడంతో ఎదురెదురుగా వాహ



నాలు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. భవన నిర్మాణ సమయంలో అనుమతి ఇచ్చే ముందు ఇలాంటివేవీ పట్టించుకోకుండా ఏకంగా కొందరు ప్రజాప్రతినిధులే గుత్తేదారులుగా వివరించి నిర్మాణాలు జరపడం ఇక్కడ విశేషం.

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

**- విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.**

**- గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి.**

**- విడి విత్తనాలతో అధిక ప్రమాదం.**

**- గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దు.**

**- గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయడం మేలు.**

**- రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్థల, డీలర్ల బాధ్యత.**

**ఙ కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దని, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమవుతున్నారని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని జిల్లా ఎస్పీ శ్రీ. నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో కోరారు. సంబందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నదని తెలిపారు. విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పిడి యాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తామని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నదని, ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని, ముందస్తు తనిఖీలు,




రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్న వారి పై నిఘా ఉంచాలని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలని లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలనుండి ఎక్కువ మొత్తంలో విత్త నాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# గోవును వెంటనే జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవాలి

**దేశీ గో వంశరక్షణ సంవర్ధన సమితి గోరక్ష విభాగం విశ్వహిందూ పరిషత్ తెలంగాణ**






వరంగల్ సిటీ నీలగిరి వార్త.

విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో గోరక్ష చట్టాలు అమలు చేయాలని ప్రతి గ్రామీణ ప్రాంత అధికారులకు, సిటీలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు, పోలీస్ కమిషనర్ గారికి, ఎమ్మార్వో ఆఫీసర్లకు, ప్రభుత్వ వెటర్నటీ డాక్టర్లకు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

రాబోయే జూన్ 7 తారీఖు బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు, అలాగే అనుమతి లేకుండా బహిరంగంగా విచ్చలవిడిగా గోమాంసాన్ని హిందువులను రెచ్చగొట్టే విధంగా బహిరంగంగా అమ్ముతూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని చెబుతూ, రాబోయే బక్రీద్ కి బహిరంగంగా గోమాంసాన్ని అమ్మితే ఆ షాపులపై దాడి చేస్తామని కూడా చెప్పడం జరిగింది, కాబట్టి గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి గోవులను కాపాడే దిశలో ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వరంగల్ కలెక్టర్ సత్య శారదకి హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యకి వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది.

ముఖ్య విషయాలు:

1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1977 గో గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.
2. అక్రమాలలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలి.
3. ప్రతి జిల్లాలో కనీసం 10 ఎకరాల స్థలంతో ప్రభుత్వమే గోశాలను ఏర్పాటు చేయాలి.
4. దేవాదాయ శాఖ పరిధిలో అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలి.
5. చట్టవిరుద్ధంగా నడుస్తున్న గోవదశాలలను తక్షణమే మూసివేయాలి.
6. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి.
7. కో ఆధారిత వ్యవసాయదారులకు 100% సబ్సిడీలను ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర్ గోరక్ష ప్రముఖ్ నాగరాజు నంగునూరి, జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు, ప్రాంత తొలి సభ్యులు తాడిశెట్టి శ్రీధర్, ప్రకాండ అధ్యక్షులు ఓం కుమార్, సునంద్ కుమార్, బొమ్మ నాగరాజు, రామానుజన్, అని శెట్టి రామకృష్ణ, సీతా వెంకటేశ్వర్లు, అనిశెట్టి ధనుష్, దుంపల రోహిత్, సీత కిషన్, నలుబోలా రవికుమార్, శరవన్.

## పదవి లేకపోయినా ప్రజా సేవలో మాజీ కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

పదవి లేకపోయినా ప్రజాసేవ చేయడమే లక్ష్యం అని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అల్లం శీను అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఎర్రమన్ను కుచ్చాలో గల వాటర్ ట్యాంక్ లోకి వెళ్ళే మిషన్ భగీరథ పైప్ లైన్ పట్టణ కేంద్రంలోని పాత పెట్రోల్ పంపు దగ్గర పగిలిపోవడంతో గత 2రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయి 1వ వార్డు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని మాజీ కౌన్సిలర్ అల్లం శీను శుక్రవారం నాడు మున్సిపల్ కమిషనర్ మహేష్, ఏఈ వినోద్ సహకారంతో జెసిబి తెప్పించి పైప్ లైన్ ధ్వంసమైన చోట తవ్వించి మరమ్మత్తులు చేయించారు. పదవి లేకపోయినా పైప్ లైన్ పనులు పూర్తయ్యే వరకు దగ్గరుండి మిషన్ భగీరథ సిబ్బందితో మరమ్మత్తులు చేయించిన కౌన్సిలర్ ను పలువురు అభినందించారు.

## వంద శాతం ధాన్యం కొనుగోలు పూర్తి





రాజంపేట మే 23 (నీలగిరి వార్త)

రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు సింగిల్ విండో చైర్మన్ కంది శివరాములు తెలిపారు. ఆర్గొండ పరిధిలోని ఐదు పీపీసీ సెంటర్లలో 1,203 మంది రైతుల నుండి మొత్తం 1,07,397 బస్తాలు (42,958 క్వింటాళ్లు) ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కూడా పూర్తయిందని, రైతుల ఖాతాల్లో రూ. 9.96 కోట్ల నగదు జమ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చాలా మంది రైతుల ఖాతాల్లో ఇప్పటికే నగదు జమైనట్లు సమాచారం.ఈ ప్రక్రియలో సహకరించిన రైతులు, సిబ్బంది, హమాలీలకు చైర్మన్ శివరాములు అభినందనలు తెలిపారు.

## బాల సదనం నుండి అమెరికకు దత్తత



హనుమకొండ నీలగిరి వార్త.

చట్టబద్దమైన దత్తత ప్రక్రియ శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది, సంబంధిత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో పుట్టిన బతుకు జీవాలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

నీల రవి (ప్రకృతి ప్రేమికుడు):మన పల్లెటూర్ల ప్రకృతి మాయలో దాగి ఉన్న ఓ అద్భుత దృశ్యం ఇది. పచ్చిక తురు పుల్లో, మట్టి లోతుల్లో తల్లి పక్షి ప్రేమగా పెట్టిన మూడు గుడ్లు %-% ఇవి కేవలం గుడ్లు కాదు, ప్రకృతిలో జీవం పుట్టే అనంత ఆశలు.ఈ చిత్రంలో కనిపిస్తున్నవి, కిల్‌డియర్ లేదా లాప్‌వింగ్ వంటి పక్షులకు చెందిన గుడ్లవే కావచ్చని నిపుణుల అభిప్రాయం. తల్లి పక్షి ఎంతో జాగ్రత్తగా ఈ గుడ్లను భద్రంగా ఉంచింది. పచ్చికలోనే గూడు వేసుకుని, మనిషికి దూరంగా, మట్టి రంగుతో కలిసిపోయేలా ఉండే ఈ గుడ్లు ప్రకృతిలో అభయంగా ఉండగలగడం ఆశ్చర్యం కలిగించే నిజం, మట్టి రంగు గుడ్లతో సమ్మిళితమై కమ్మగా పెరిగే జీవాల కథ ఇది.తల్లి పక్షి ఎంత అపారమైన ప్రేమతో, సహనంతో, ధైర్యంతో ఈ గుడ్లను కాపాడుతుందో ఆత్మగా చూస్తే గుండె తడిచిపోతుంది. ఇవి కేవలం గుడ్లు కాదు - ఇవి భవిష్యత్తు పక్షులుగా ఎదిగే జీవకణాలు, ప్రకృతిలో కొత్త శ్వాసలు. ఈ గుడ్లు తమ సహజ వాతావరణంలో ఉండటం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇది మనకు ప్రకృతి గొప్ప



తనాన్ని గుర్తుచేస్తుంది ం జీవ రక్షణను, జీవ వైవిధ్యాన్ని, మా నవ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుంది.మన పక్కన పచ్చిక పొలాల్లో కూడా ఇలాంటి జీవ గాథలు నడుస్తుండగా, వాటిని గమనించడం, గౌరవించడం మన బాధ్యత. ప్రకృతి కి పూజించడం అంటే చెట్లు నాటడమే కాదు - పక్షులను, వాటి గూళ్లను, వాటి జీవన విధానాన్ని రక్షించడం కూడా. మన పరిసరాలలో ఇలాంటి ప్రకృతి రహస్యాలను రక్షించుకోవడం మనందరి బాధ్యత. పచ్చిక ప్రకృతి మనకో అదృష్టం, దాన్ని ప్రేమించటం, పరిరక్షించటం మనందరి కర్తవ్యం.ప్రకృతిలో ప్రతి గుడ్డు ఒక జీవరహస్యం... ప్రతి పక్షి ప్రేమకి ప్రతిరూపం.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ.. పేదల కల నెరవేరిన వేళ



రాజంపేట మే 23 (నీలగిరి వార్త)

ఎల్లారెడ్డి నియోజకవర్గం, రాజంపేట మండలంలోని అర్గొండ గ్రామంలో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముగ్గు పోసి, లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప శుభ పరిణామంగా నిలిచింది. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ జరిగినట్లే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని ఈ సందర్భంగా నిరూపితమైంది. గత పది సంవత్సరాలుగా ఇంటి కలను కన్న లబ్ధిదారుల కలలు ఈ రోజు నెరవేరాయి. లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఏనుగు విజయ్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివయ్య, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, మమత, యూత్ అధ్యక్షుడు భాస్కర్, సాయి వర్మ, మండల సీనియర్ నాయకులు చౌదరి రాజు, సాయిలు, బస్వయ్య, నిమ్మల చంద్రం, తుల రవి, రమేష్, శ్యామ్, రవి, చంద్రం, నరేందర్, పురుషోత్తం, పంచాయతీ సెక్రటరీ లక్ష్మన్‌తదితరనాయకులు పాల్గొన్నారు.



## ఈసీ సమావేశంలో బ్యాంకు రుణాలపై సమీక్ష





రాజంపేట మే 23 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఈసీ సమావేశంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి బ్యాంకు రుణాల లక్ష్యాలు, ఐబి కార్యక్రమాలపై ఈసీ ఏపీఎం సాయిలు సమగ్రంగా వివరించారు. గ్రామ సంఘాల పనితీరు, జెండర్ కార్యక్రమాలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, రాజీవ్ యువ వికాసం పథకాల అమలుపై సభ్యులకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణాల లక్ష్యాలను చేరుకునే విధానాలు, గ్రామ సంఘాల ద్వారా సామాజిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, మహిళల అభ్యున్నతికి జెండర్ సమానత్వ కార్యక్రమాల ఆవశ్యకతపై చర్చించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం అమలు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు వచ్చాయి. ఈసీ సభ్యులంతా చురుకుగా పాల్గొని అభిప్రాయాలు వెలిబుచ్చారు.

## స్కై ఫ్యాషన్స్ మెన్స్ జోన్ నవీన్ కిరాణం షాపులను ప్రారంభించిన కార్పొరేటర్లు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వ్యాపార రంగాలలో కూడా మహిళలు ముందుండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మస్వామి లు అన్నారు.శుక్రవారం రోజున రంగషాయిపేటకు చెందిన కేదాసి దివ్య ఏర్పాటు చేసుకున్న స్కై ఫ్యాషన్స్ (రెడీమేడ్ బట్టల షాపు) మెన్స్ జోన్ నవీన్ కిరాణం షాప్ లను ముఖ్య అతిథులుగా విచ్చేసిన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామి లు ప్రారంభించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ పోషాల పద్మ స్వామి లు మాట్లాడుతూ కేదాసి దివ్య ఒక మహిళ అయి ఉండి స్వయంశక్తితో వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయమని ఈమె ప్రారంభించిన వ్యాపారాలు అభివృద్ధి చెందాలని తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని కోరుకుంటున్నామని అన్నారు. మన ప్రాంతంలోని మహిళలందరూ కూడా స్వయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి వారి ఆశయాలకు అనుగుణంగా వ్యాపార రంగాలలో కూడా ముందుకు వెళ్లాలని కోరారు. కేదాసి దివ్య ఏర్పాటు చేసుకున్న ఈ షాపులలో దివ్య ఫ్యాషన్స్ (లేడీస్), స్కై ఫ్యాషన్స్ (జెంట్స్) మెన్స్ జోన్ వారి భర్త దివంగత నవీన్ పేరుమీద పెట్టిన కిరాణం షాపులలో ప్రజలందరూ కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు. అంతేకాకుండా కిరాణం సామానులు ఆర్డర్ చేసిన వారికి రంగసాయిపేట ప్రాంతంలో ఉచిత డెలివరీ సదుపాయం కల్పిస్తామని దివ్య తెలిపారని ఇలాంటి సర్వీసును అందించడం చాలా గొప్ప విషయమని ఇందుకు ఆమెను అభినందిస్తున్నామని కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్ పోషాల పద్మ స్వామి లు అన్నారు.ఈ సందర్భంగా కేదాసి దివ్య ను అభినందిస్తూ గుండు చందన పూర్ణచందర్ ఆమెను శాలువాతో సత్కరించినారు, అనంతరం అతిథులందరినీ కూడా కేదాసి దివ్య శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించినారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, పోపా ప్రతినిధి రాజగోవిందు, పాత్రికేయులు రావుల నరేష్ లతోపాటు ఊరుగొండ కళ్యాణి, కేదాశి కవిత శ్రీనివాస్, కేదాసి పావని కిరణ్, రిటైర్డ్ ఎస్సై రవీందర్, గుండు బాబు రావు, వనం వేణు, గంద్రాతి కుమార్, మండల సురేష్, బత్తిని రవి, కేదాసి ప్రవీణ్, అనుమాండ్ల రమేష్, వనం శ్రీధర్, వనం సత్యం, సోమ లక్ష్మి, బజ్జూరి సురేఖ, షేర్ల అమరావతి, శంకేసి రాధిక, భవాని తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త



నీలగిరి వార్త:-

కోకాపేట్‌లోని మలిపెద్ది శంకర్ ఏవిపి ఆరాష్ట్ర అధ్యక్షుడు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి ఉషా గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

నారాయంఖేడ్ ఫంక్షన్ హాల్ లో బాండ్లపల్లి గాదె కిష్టయ్య కుమారుడి %ఽ% రాజు కోడలి వివాహ వేడుకలో హాజరైన మాజీ జడ్పీటిసి ఉషా గౌడ్. పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం ఛత్రు నాయక్ తండా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పి.ఏ. సి .స్ వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి ప్రశాంత్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు..

## వివాహ కేంద్రంలో పాల్గొన్న శాసనసభ్యులు మదన్ మోహన్ రావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

గాంధారి మండల కేంద్రంలో గాంధారి మాజీ ఎంపీపీ బస్సి దశరథ్ నాయక్ గారి తమ్ముడి కూతురు కవిత - దర్బార్ పెళ్లి కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

రఘునాథపల్లి మండలం బాంజీపేట గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలో భాగంగా గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి గార్లు పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్లతోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు,శాస్త్రవేత్తలు,రైతులతో కలిసి సమీక్షించడం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్లతోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖహాెఅందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహవంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాలనుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు.తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించవచ్చునని,మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

పంట వైవిధ్యీకరణ పంటలు రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ స్పింక్లర్లు,పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు.పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తే ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటుచేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది.ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ ,జ్యోతి, తరుణ్ ,అరుణ, తిరుపతిలతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బీజేపీ కి అనూహ్యంగా పెరుగుతున్న మహిళల మద్దతు.

**మహిళల ఆర్థిక అభివృద్దే బిజెపి లక్ష్యం.**

**బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**

**బీజేపీలో చేరిన మహిళలు.**

**మహిళలకు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ .**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులు అల్లి అజయ్ ఆధ్వర్యంలో బిజెపి చేరికలు జరిగాయి.వారు అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు పట్టాంకట్టింది అని వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని అందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది అని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. బీజేపీ నినాదం 'సబ్ కే సాత్..సబ్ కా వికాస్' అని,పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చి 19వ డివిజన్ సొసైటీ కాలనీలోని మహిళలు పార్టీ లో చేరారని, గత పది సంవత్సరాల నుండి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సమస్యలు పాలకులు గాలికి వదిలేశారని అన్నారు. నాటి ఎమ్మెల్యేలు, నేటి మంత్రి ఉన్నా ఏరోజు ప్రజాసమస్యలను, అభివృద్ధిని పట్టించుకోక పోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలు, ఎమ్మెల్యే పనితీరు నచ్చక, వరంగల్ జిల్లా బిజెపి మీద నమ్మకం పై ఈరోజు బిజెపిలో పార్టీలో చేరారని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, కాశీబుగ్గ మండల ప్రధాన కార్యదర్శి రాఘవాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుర్రపు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆడెపు రవిరామ్ తేజ, బ్రహ్మచారి మరియు బిజెపి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 డివిజన్లో ని గాయత్రీ నగర్ లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కార్పొరేటర్ని సన్మానించడం జరిగింది గాయత్రీ నగర్లో ప్రజలకు ఈ రోడ్డు చాలా ఉపయోగప డుతుందని అదేవిధంగా కాంట్రాక్టర్లకి రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గారితో మాజీ కార్పొరేటర్ నాగపురి సంజయ్ బాబు నరికే శ్రీను రమేష్ గాయత్రి నగర్కి చెందిన స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు.**



పరకాల నీలగిరి వార్త.

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్‌తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు.

ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్తున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణు గోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ఈ నెల 25వ తేదీన జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్అడిగితెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన జరిగే యూపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. రెండు పరీక్షలు నిర్వహణ దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 25వ ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ను 4141 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. యూపీఎస్సీ పేర్కొన్న నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అదేవిధంగా ఈనెల 25వ తేదీన గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష ఉంటుందన్నారు. 132 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణ కు హనుమకొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, యూపీఎస్సీ అధికారి కేశ్ రామ్ మీనా , ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త %ా%1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త %ా%1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవ సాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతి కత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

"ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్ధవంతంగా సాగుతుందని రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయో గించి సరఫరా జరపాలని తెలిపారు. "ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది మరియు వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.